

అంగన్వాడీ హెల్పర్‌పై విచారణ అధికారిగా ఐసిడిఎస్ పీడీ

ప్రజాశక్తి-విజయనగరంకోట

గజపతినగరం మండలం రామన్నపేటకు చెందిన అంగన్‌వాడీ హెల్పర్ మానాపురం సౌజన్య దర్బార్లు అధికారి వద్ద తన వాదనను వినిపించేందుకు తగిన అవకాశాన్ని కల్పిస్తూ జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్టు డైరెక్టర్ ను విచారణ అధికారిగా నియమించామని జిల్లా కలెక్టర్ డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ తెలిపారు. రాష్ట్ర హైకోర్టు ఆదేశాల మేరకు మానాపురం సౌజన్యను ఆమె గతంలో పనిచేసిన చోట మళ్లీ ఉద్యోగంలో చేరేందుకు అవకాశం కల్పిస్తూ ఆమెపై విచారణ చేపట్టనున్నట్లు పేర్కొన్నారు. ఐసిడిఎస్ పీడీ విచారణ జరిపి అంగన్‌వాడీ హెల్పర్ తన వాదనను వినిపించేందుకు తగిన అవకాశాన్ని కల్పిస్తారని తెలిపారు. విచారణ అనంతరం ఇచ్చే నివేదిక ఆధారంగా ఈ అంశంలో తదుపరి చర్యలు చేపడతామని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు.

ఇక సమరమే

ముగిసిన నామినేషన్ల ఘట్టం
బరిలో పది మంది
ఆ ముగ్గురు మధ్యే పోటీ
పిడిఎఫ్ అభ్యర్థిగా కోరెడ్ల విజయగౌరి





ప్రజాశక్తి - గ్రేటర్ విశాఖ బ్యూరో

ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పోటీ కోసం అభ్యర్థులకు నామినేషన్ల ఉపసంహరణ ఘట్టం గురువారం సాయంత్రంతో ముగిసింది. నామినేషన్లను దాఖలు చేసిన వారిలో ఏ ఒక్కరూ ఉపసంహరించుకోకపోవడంతో బరిలో 10 మంది అభ్యర్థులు నిలిచారు. అయితే ప్రధాన పోటీ మాత్రం ముగ్గురు అభ్యర్థుల మధ్యే ఉంటుందని తెలుస్తోంది. ఫిబ్రవరి 3 నుంచి 10వ తేదీ వరకూ నామినేషన్ల దాఖలు కార్యక్రమం విశాఖ జిల్లా కలెక్టరేట్ కేంద్రంగా జరిగింది. టీచర్ ఎమ్మెల్సీ బరిలో ఉన్న అభ్యర్థుల కోసం ఈనెల 27న ఉదయం 8గంటల నుంచి సాయంత్రం 4గంటల వరకూ పోలింగ్ జరుగనుంది. 22,493 మంది టీచరు ఓటర్లున్నారు.

పోటీ ఆ ముగ్గురి మధ్యే...

ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పదిమంది పోటీలో ఉన్నప్పటికీ ప్రధానంగా పిడిఎఫ్ అభ్యర్థి కోరెడ్ల విజయగౌరి, ప్రస్తుత ఎమ్మెల్సీ పి.రఘువర్మ, మాజీ ఎమ్మెల్సీ గాదె శ్రీనివాసులునాయుడు మధ్యే పోటీ ఉండనుంది. యుటిఎఫ్, ఉపాధ్యాయ సంఘాలు బలపర్చిన ప్రోగ్రెసివ్ డెమొక్రటిక్ ఫ్రంట్ (పిడిఎఫ్) అభ్యర్థి కోరెడ్ల విజయగౌరి ఉత్తరాంధ్ర ప్రాంతంలో పలు ప్రజాతంత్ర, ఉపాధ్యాయుల సమస్యలపైనా ఉద్యమాలు చేపట్టిన మహిళగా అందరిలోనూ మంచి గుర్తింపు పొందారు. ప్రభుత్వ, ప్రయివేటు స్కూల్లో సమస్యల అధ్యయనం, ప్రభుత్వాల విధానాల వల్ల విద్యారంగానికి జరగబోయే కష్ట, నష్టాలపై పలుమార్లు ఉత్తరాంధ్ర స్థాయిలో గొంతెత్తిన చరిత్ర ఆమెకు ఉంది. రాష్ట్రంలో పిడిఎఫ్ అభ్యర్థి అంటే ఉద్యమ నేపథ్యంతో ముందుకు సాగిన వారే అయినందున టీచర్లు నుంచి ఈమెకు మంచి స్పందన లభిస్తోంది. ఉత్తరాంధ్ర టీచర్ ఎమ్మెల్సీ బరిలో పాకలపాటి రఘువర్మ, గాదె శ్రీనివాసులనాయుడు కూడా మండలి సభల్లో ఉపాధ్యాయుల తరపున గొంతెత్తాల్సిన వీరు పాలక పక్షాలకు భజన చేస్తూ 'ఇద్దరూ ఇద్దరే' అనేలా వ్యవహరించడం టీచర్లందరి లోనూ తాజా గా చర్చ సాగు తోంది. ప్రస్తుత ఎన్నికల్లో 'కూటమి పార్టీల మద్దతు నాకంటే నాకు' అనుకుంటూ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ స్థానాన్ని సైతం వీరు రాజకీయం చేసేందుకు ప్రయత్నిస్తున్నారు. ఇలా పోటీ పడి ఏ పార్టీ ప్రభుత్వం అధికారంలోకి వస్తే వారికి వత్తాసుగా నిలవడమే వీరి వ్యాపకంగా మారి పోయింది. జాతీయ విద్యా విధానం పేరుతో ఢిల్లీ నుంచి రాష్ట్రాల విద్యా హక్కు లను, విద్యారంగాన్ని కార్పొరేటీ కరణ చేస్తున్న బిజెపికి చెందిన విశాఖ నాయకుడు పివిఎన్.మాధవ్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో గాదె శ్రీనివాసులు నాయుడుకు మద్దతుగా నిలబడ్డారు. రాష్ట్రంలో మోడీ విధానాలు అడుగులకు మడుగు లొత్తుతూ విద్యా వ్యవస్థను కలుషి తం చేసేందుకు సిద్ధమైన టిడిపి తరపున పట్టభద్రుల ఎమ్మెల్సీ పేరాడ చిరంజీవిరావు రఘువర్మకు మద్దతుగా నిలిచారు. పిడిఎఫ్ ఎమ్మెల్సీలుద్యమ స్ఫూర్తితో విజయగౌరి ముందుకు సాగుతున్నారు.

ఎన్నికలకు ఏర్పాట్లు పూర్తి

ఈనెల 27న నిర్వహించనున్న ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని రిటర్నింగ్ అధికారి, విశాఖపట్నం జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిరప్రసాద్ తెలిపారు. విశాఖ కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, మొత్తం 10 మంది అభ్యర్థుల నుంచి 20 నామినేషన్లు స్వీకరించినట్లు చెప్పారు. పరిశీలన అనంతరం నాలుగు నామినేషన్లు తిరస్కరణకు గురయ్యాయని తెలిపారు. నామినేషన్ల ఉపసంహరణ అనంతరం పదిమంది అభ్యర్థులు బరిలో ఉన్నారని తెలిపారు. 27వ తేదీ ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఆరు జిల్లాల్లో 123 పోలింగ్ కేంద్రాలలో ఎన్నికలు నిర్వహించేందుకు అన్ని మౌలిక సదుపాయాలు, సిసి కెమెరాలు ఏర్పాటు చేసినట్లు వివరించారు. ఈ ఎన్నికలలో 22,493 మంది ఓటర్లు ఉన్నారని తెలిపారు. పురుష ఓటర్లు 13,508, మహిళా ఓటర్లు 8,985 మంది ఉన్నారని పేర్కొన్నారు. విశాఖపట్టణంలో 13, అనకాపల్లిలో 24, అల్లూరి సీతారామరాజు జిల్లాలో 11, విజయనగరంలో 29, పార్వతీపురం మన్యంలో 15, శ్రీకాకుళంలో 31 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని వివరించారు. పోలింగ్‌కు 48 గంటల ముందు అనగా ఫిబ్రవరి 25 సాయంత్రం నాలుగు గంటల నుంచి ఎటువంటి ప్రచారం చేయరాదని తెలిపారు. మార్చి 3వ తేదీన ఉదయం 8 గంటల నుంచి కౌంటింగ్ ప్రారంభమవుతుందని చెప్పారు. ఆంధ్ర యూనివర్సిటీ ఇంజినీరింగ్ కళాశాల ఇఇఇ బ్లాకులో కౌంటింగ్ నిర్వహించేందుకు ఏర్పాట్లు చేయనున్నట్లు తెలిపారు.

పోటీలో ఉన్న అభ్యర్థులు వీరే...

పోటీ చేస్తున్న అభ్యర్థులు యుటిఎఫ్ బలపరిచిన పిడిఎఫ్ అభ్యర్థి కోరెడ్ల విజయగౌరి, సిట్టింగ్ ఎమ్మెల్సీ పాకలపాటి రఘువర్మ, పిఆర్‌టియు బలపరిచిన అభ్యర్థి, మాజీ ఎమ్మెల్సీ గాదె శ్రీనివాసులునాయుడు, బహుజన సమాజ్ పార్టీ బలపరిచిన పెదపెంకి శివప్రసాద్‌తోపాటు కోమర రాధాకృష్ణ, సత్తలూరి శ్రీరంగ పద్మావతి, నూకల సూర్యప్రకాష్, రాయల సత్యనారాయణ, పోతల దుర్గారావు, సంకర శ్రీనివాసరావు పోటీలో ఉన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ బిఆర్ అంబేద్కర్

ఆధార్ నమోదులో తప్పల్లేకుండా చూడాలి

కలెక్టర్ బిఆర్ అంబేద్కర్

ప్రజాశక్తి-విజయనగరం కోట

ఆధార్ నమోదులోను, అప్డేషన్ లోనూ తప్పులు లేకుండా చూడాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ తెలిపారు. తప్పుడు సమాచారాన్ని అప్‌లోడ్ చేసే ఆపరేటర్ల పై పెనాల్టీ వేస్తామని స్పష్టం చేశారు. గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరం లో ఆధార్ నమోదుపై జిల్లా కమిటీతో సమావేశం నిర్వహించారు. 5ఏళ్లలోపు పిల్లలకు, మహిళలకు, శాశ్వతంగా మంచాన పడి ఉన్నవారికి, ట్రాన్స్ జెండర్లను గుర్తించి ఆధార్ నమోదు చేయాలన్నారు. వైద్య ఆరోగ్యశాఖ, ఐసిడిఎస్ జిఎస్‌డబ్ల్యు, పోస్టల్‌శాఖల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఆధార్ నమోదు కేంద్రాలన్నీ పని చేయాలన్నారు. జిల్లాలో కొత్తగా జన్మించిన శిశువుల ఆధార్ ఎన్‌రోల్‌మెంట్, దీనికి సంబంధించి బర్త్ రిజిస్ట్రేషన్ బేస్డ్ ఆధార్ ఎన్‌రోల్‌మెంట్ అనే విధానాన్ని అవలంభించి మెడికల్ అండ్ హెల్త్ డిపార్ట్మెంట్ వారు ఆధార్ ఎన్‌రోల్‌మెంట్ జరిగేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. జిల్లాలో ఇప్పటివరకు ఇంకా 49,489 మంది 5ఏళ్లలోపు పిల్లలు ఆధార్ ఎన్‌రోల్ చేసుకోవాల్సి ఉందని తెలిపారు. ఐదేళ్ల నుంచి 15ఏళ్ల మధ్యలో జరగాల్సిన మొదటిసారి మాండేటరి బయో మెట్రిక్ అప్డేట్, 16 నుండి 18 సంవత్సరాల మధ్యలో జరగాల్సిన రెండవసారి మాండేటరీ బయోమెట్రిక్ అప్డేట్ వంటివి పూర్తిచేసి విద్యార్థులకు నీట్, జెఇఇ ఇతర ఇతర పరీక్షలకు అడ్డంకులు లేకుండా చేయాలన్నారు. 17ఏళ్లకు పైబడి పైబడి మాండేటరీ బయోమెట్రిక్ పెండింగ్ 54985 ఉన్నట్లు తెలిపారు. జిల్లాలో ప్రభుత్వ, ప్రైవేటు వారిచే నిర్వహిస్తున్న 9 రకాల స్టేట్ హోల్డర్లు ఆధార్ సెంటర్లలో ఉన్న ఆపరేటర్లు ప్రతినెల అవగాహన సదస్సులు నిర్వహించడం, తప్పుడు డాక్యుమెంట్లను అప్‌లోడ్ చేసే ఆధార్ సర్వీసులు అందించిన వారిపై అపరాధ రుసుం విధిస్తామన్నారు. జిల్లాకు సంబంధించి మొత్తం 3240 ట్రాన్సాక్షన్‌లకు గాను 34 లక్షల 36 వేల రూపాయలు అపరాధ రుసుం విధించినట్లు తెలిపారు. జిల్లాలో ఉన్న ప్రభుత్వ, ప్రైవేటు ఆధార్ సెంటర్ లను జిల్లా యంత్రాంగం తనిఖీచేసి సరిగా నిర్వహించని వాటిపై తగు చర్యలు తీసుకుంటామన్నారు. సమావేశంలో డిఆర్‌ఒ శ్రీనివాసమూర్తి, ఆదనపు ఎస్‌పి సౌమ్య లత, జిల్లా పరిషత్ సిఇఒ సత్యనారాయణ, జిఎస్‌డబ్ల్యు జిల్లా కో-ఆర్డినేటర్ రోజా రాణి, జిల్లా విద్యా శాఖాధికారి మాణిక్యం నాయుడు, ఎల్‌డిఎం తదితరులు పాల్గొన్నారు.

పోలీసుల డార్మెటరీని పరిశీలిస్తున్న ఎస్‌పి వకుల్ జిందాల్

పోలీసు సంక్షేమానికి చర్యలు : ఎస్‌పి

ప్రజాశక్తి-విజయనగరంకోట

హోంగార్డులు, పోలీసు సిబ్బంది, ఇతర పోలీసు అధికారులు బస చేసేందుకు నగరంలోని రంజనీ థియేటరు సమీపంలో గతంలో నిర్మించిన ముద్దాడ గాంధీ మెమోరియల్ పోలీసు డార్మెటరీని, పోలీసు షాపింగ్ కాంప్లెక్స్‌ను ఎస్‌పి వకుల్ జిందాల్ గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా ఎస్‌పి మాట్లాడుతూ వివిధ విధుల్లో భాగంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి, ఇతర జిల్లాల నుండి జిల్లా కేంద్రానికి విచ్చేసే పోలీసు సిబ్బంది తక్కువ వ్యయంతో వసతి పొందే విధంగా పోలీసు డార్మెటరీని గతంలోనే నిర్మించారన్నారు. ఈ డార్మెటరీలో సిబ్బంది అవసరాలకు తగిన విధంగా మార్పులు చేసేందుకు, మౌలిక వసతులను కల్పనకు చర్యలు చేపడతామన్నారు. డార్మెటరీలో పోలీసు సిబ్బంది బస చేసేందుకు ఏర్పాటు చేసిన మంచాలు, బెడ్స్, లాకర్స్, ఫ్యాన్లు, టెలివిజన్ సక్రమంగా పని చేస్తున్నది, లేనిది పరిశీలించారు. మరమ్మత్తులకు చేపట్టాల్సిన పనులను, అంచనా వ్యయం నిపుణుల సహకారంతో రూపొందించి, ప్రతిపాదనలను తీసుకురావాలని రిజర్వు ఇన్‌స్పెక్టర్ (అడ్మిన్) ఎన్. గోపాల నాయుడును ఆదేశించారు. ఎస్‌పి వెంట ఎస్‌బి సిఐలు ఎవి లీలారావు, ఆర్‌విఆర్‌కె చౌదరి, రిజర్వు ఇన్‌స్పెక్టర్లు ఎన్. గోపాలనాయుడు, ట్రాఫిక్ సిఐ సూరి నాయుడు, ఆర్‌ఎస్‌ఐ వరప్రసాద్, ట్రాఫిక్ ఎస్‌ఐ ఎస్.భాస్కరరావు, ఇతర పోలీసు అధికారులు, సిబ్బంది ఉన్నారు.

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి : కమిషనర్

ప్రజాశక్తి-విజయనగరం టౌన్

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకొని ప్రజారోగ్యాన్ని మెరుగుపరుచుకోవాలని ప్రజలకు నగరపాలక సంస్థ కమిషనర్ పల్లి నల్లనయ్య పిలుపునిచ్చారు. గురువారం క్షేత్రస్థాయి పర్యటలో భాగంగా 21వ డివిజన్లో ఆయన పర్యటించారు. నాగవంశం కళ్యాణ మండపం నుండి ప్రారంభమైన డివిజన్ పర్యటనలోపలు సమస్యలను గుర్తించారు. శిథిలావస్థకు చేరిన భవనాలను చూసి వెంటనే యజమానులకు నోటీసులు జారీ చేయాలని చెప్పారు. వారి నుంచి వ్యక్తిగత సమ్మతి పత్రాలు తీసుకోవాలన్నారు. డిబ్రిస్ ఇతర చెత్తాచెదారాల కుప్పలను తక్షణమే తొలగించాలని సూచించారు. కార్యక్రమంలో ప్రజారోగ్య అధికారి డాక్టర్ కొండపల్లి సాంబమూర్తి, అసిస్టెంట్ సిటీ ప్లానర్ రమణమూర్తి, టిపిఆర్‌ఒ సింహాచలం, సిటీ మిషన్ మేనేజర్ సన్యాసిరావు, డిఇ శ్రీనివాస రావు, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్లు, పారిశుధ్య పర్యవేక్షకులు, సచివాలయ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

హౌస్ హోల్డు పనులు పూర్తి చేయాలి

ప్రభుత్వ ప్రాధాన్యతాంశాలైన ఎం ఎస్ ఎం ఈ సర్వే, మిస్సింగ్ సిటిజన్స్, హౌస్ హోల్డు జియో టాకింగ్ ప్రక్రియలను త్వరితగతిన పూర్తి చేయాలని కార్యదర్శులకు నగరపాలక సంస్థ కమిషనర్ పల్లి నల్లన్నయ్య ఆదేశించారు. గురువారం కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. చిన్న వ్యాపారస్తుల నుండి 100 కోట్ల రూపాయలు పైబడి చేస్తున్న వ్యాపార సంస్థ వరకు వారి వివరాలను నమోదు చేసుకోవాలన్నారు. విద్యుత్ వినియోగదారుల వివరాలను కూడా నమోదు చేసుకోవాలన్నారు. టిపిఆర్‌ఒ సింహాచలం, ఎఒ సీతారామమూర్తి తదితరులు పాల్గొన్నారు.

భూ ఆధార్‌తో రైతులకు నష్టం

ప్రజాశక్తి-విజయనగరం టౌన్

భూ ఆధార్‌తోకార్పొరేట్‌లు ప్రయోజనం కలగనుందని, చిన్న, సన్నకారు రైతులకు తీవ్ర నష్టం వాటిల్లనుందని జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఎస్.గోపాలం, బి.రాంబాబు గురువారం విడుదల చేసిన ప్రకటనలో పేర్కొన్నారు. ఇటీవల కేంద్ర ప్రభుత్వం డిజిటల్ అగ్రి మిషన్ పేరుతో దేశంలో ఉన్న 11 కోట్ల మందికి పైగా రైతాంగం వివరాలను డిజిటలైజేషన్ చేయాలని లక్ష్యంగా పెట్టుకోందని, రైతుల వివరాలను డిజిటలైజేషన్ చేయటం ద్వారా కార్పొరేట్ శక్తులకు రైతుల సమాచార మంతా ఇచ్చి సన్నా చిన్నకారు రైతుల, కౌలు రైతుల భవిష్యత్తుపై గొడ్డలి వేటు వేయడానికి సిద్ధపడుతోందని పేర్కొన్నారు. అలాంటి కేంద్ర ప్రభుత్వ ప్రక్రియను ఆంధ్ర రాష్ట్రంలోని తెలుగుదేశం ప్రభుత్వం ముఖ్యమంత్రి వేగంగా అమలు చేయడానికి ప్రయత్నం చేయటం సరైనది కాదన్నారు. భూ ఆధార్ పొందిన వ్యక్తులకే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఇస్తున్న సంక్షేమ పథకాలు పంట రుణాలు , పంటల నష్టపరిహారం , పంటల భీమా , పంట అమ్ముకోవడం లాంటివన్ని వర్తిస్తాయని చెబుతున్నారని తెలిపారు. ప్రభుత్వ పథకాలు కౌలు రైతులకు ఎలా అందిస్తారనే విషయాలపై ప్రభుత్వం స్పష్టత ఇవ్వలేదని పేర్కొన్నారు. ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అనేక పంటలకు మద్దతు ధరలు అందకపోవటమే కాకుండా గత ఏడాది వచ్చిన ధరలు కూడా నేడు రైతాంగానికి దక్కలేదు కాబట్టి భూ ఆధార్ ప్రక్రియను నిలుపుదల చేయాలని డిమాండ్ చేశారు.

ఇపిఎఫ్ పెన్షన్‌దార్ల నిరసనలు

ప్రజాశక్తి - నెల్లిమర్ల/ చీపురుపల్లి

ఇపిఎస్ పెన్సనర్లకు కనీస పెన్సన్ రూ.9వేలు అమలు చేయకపోతే మరింత ఉద్యమం చేస్తామని ఇపిఎఫ్ పెన్సనర్ల సంఘం జిల్లా నాయకులు కిల్లంపల్లి రామారావు హెచ్చరించారు. గురువారం ఇపిఎఫ్ పింఛన్ 9వేలు అమలు చేయాలని కోరుతూ ఆ సంఘం ఆధ్వర్యంలో స్థానిక మొయిద జంక్షన్‌లో రిటైర్డ్ జ్యూట్ కార్మికులు మోడీకి దండాలు పెట్టి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా రామారావు మాట్లాడుతూ కార్మికుల సొమ్మును కార్పొరేట్లకు ధారాదత్తం చేసి కార్మికులకు అన్యాయం చేయడం సిగ్గుచేటన్నారు. ఓట్ల కోసం సామాజిక పింఛన్లు పెంచుతున్న ప్రభుత్వాలకు ఇపిఎఫ్ పెన్సన్ పెంచే బాధ్యత లేదా అని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో ఇపిఎఫ్ పెన్సనర్ల సంఘం నాయకులు కనకల పద్మనాభం, మొయిద పాపారావు, పెన్సనర్లు సుద్దాపు రమణ, జరజాపు ప్రకాష్, ఎం. సన్యాసి రావు, కె. ముత్యాలనాయుడు, జె. అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

చీపురుపల్లి: ఇపిఎఫ్ పెన్షన్‌తో పాటు బిడిఎ కూడా ఇవ్వాలని సిఐటియు నాయకులు అంబళ్ల గౌరినాయుడు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గరివిడి ఇఎస్‌ఐ ఆసుపత్రి నుంచి స్థానిక తహశీల్దారు కార్యాలయం వరకు ఈపిఎస్ పెన్షనర్లు గురువారం భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం తహశీల్దారుకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా గౌరినాయుడు మాట్లాడుతూ ఇపిఎఫ్ కనీస పెన్షన్ రూ.9వేలు ఇవ్వాలని, రైల్వే ప్రయాణంలో రాయితీ కల్పించాలని, ఉచిత వైద్యం అందించాలని కోరారు. కార్యక్రమంలో ఆల్ పెన్షనర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఒఎస్‌ఎన్‌మూర్తి, ఉపాధ్యక్షులు కంది రామారావు, కోశాధికారి ఎ.గౌరీనాయుడు, మండల పెన్షనర్ అధ్యక్షులు షేక్ సలీం, కమిటీ సభ్యులు గంటేడ అప్పలరాజు పాల్గొన్నారు.

చీపురుపల్లి : తహశీల్దార్ కార్యాలయం ధర్నా చేస్తున్న కార్మికులు

గిరిజన వసతి గృహాల్లో మౌలిక వసతులపై దృష్టి పెట్టండి

ఎస్‌టి కమిషన్-చైర్మన్‌కు వినతి

ప్రజాశక్తి-విజయనగరంటౌన్

జిల్లాలోని గిరిజన సంక్షేమ శాఖ వసతి గృహాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు సహకరించాలని గిరిజన సంక్షేమాధికారి శ్రీనివాసరావు.. రాష్ట్ర ఎస్‌టి కమిషన్ చైర్మన్ డాక్టర్ డివిజి శంకరరావుకు విజ్ఞప్తి చేశారు. చైర్మన్ క్యాంపు కార్యాలయంలో శ్రీనివాసరావు బుధవారం కలిసి ఈ మేరకు వినతిపత్రం అందజేశారు. నగరంలోని పద్మావతి నగర్ లోని బాలుర వసతి గృహం, మహిళా ప్రాంగణంలోని వసతి గృహంతో పాటు రాజాం లోని బాలికల కళాశాల వసతి గృహంలో మరమ్మతులు చేపట్టాల్సి వుందని శ్రీనివాసరావు పేర్కొన్నారు. చైర్మన్ డాక్టర్ డి వి జి శంకరరావు స్పందిస్తూ కమిషన్ తరపున అవసరమైన సహకారం అందిస్తామని చెప్పారు. వసతి గృహాల్లో మౌలిక సదుపాయాలు అత్యంత ఆవశ్యకమన్నారు. మెరుగైన సౌకర్యాలు కల్పించడం వల్ల విద్యార్థులకు ఇబ్బందులు తలెత్తవనీ, విద్యపై కూడా పూర్తి స్థాయి లో దృష్టి సారించే అవకాశం ఉంటుందని అన్నారు.

లబ్ధిదారుల గుర్తింపునకే ఫార్మర్ రిజస్ట్రేషన్

జిల్లా వ్యవసాయాధికారి విటి. రామారావు

ప్రజాశక్తి- శృంగవరపుకోట

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెడుతున్న వ్యవసాయ పథకాలకు సరైన లబ్ధిదారులను గుర్తించి వర్తింపజేసేందుకే ఫార్మర్ రిజిస్ట్రీని ప్రభుత్వం ప్రవేశ పెట్టిందని జిల్లా వ్యవసాయాధికారి విటి. రామారావు తెలిపారు. గురువారం రైతు సేవా కేంద్రంలో ఎడిఎ విజయ అధ్యక్షతన నిర్వహించిన డివిజనల్ లెవెల్ శిక్షణ కార్యక్రమంలో అధికారులు పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా జిల్లా ప్రకృతి వ్యవసాయం ప్రాజెక్ట్ డైరెక్టర్ ప్రకాష్, డిపిఎం ఆనందరావు పాల్గొని ప్రకృతి వ్యవసాయం గురించి వివరించారు. జిల్లా మైక్రో ఇరిగేషన్ ప్రాజెక్ట్ డైరెక్టర్ లక్ష్మీనారాయణ బిందు సేద్య ఉపయోగాలు వాటి సబ్సిడీ వివరాల గురించి తెలియజేశారు. అనంతరం ధర్మవరం, మామిడిపల్లి రైతు సేవా కేంద్రాలను సందర్శించి ఫార్మర్ రిజిస్ట్రీ గురించి రైతులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐదు మండలాల వ్యవసాయాధికారులు, తదితరులు పాల్గొన్నారు.

బావిలో లభ్యమైన మృతుడి సెల్‌ఫోన్

అక్రమ సంబంధమే హత్యకు కారణం?

పోలీసుల అదుపులో నిందితులు

ప్రజాశక్తి - తెర్లాం

మండలంలోని నెమలాం గ్రామంలో జరిగిన సాఫ్ట్‌వేర్ ఇంజినీర్ ప్రసాద్ హత్యకు అక్రమ సంబంధమే కారణమని తెలుస్తోంది. ఈ హత్యకు సంబంధించి నిందితులు పోలీసుల అదుపులో ఉన్నట్లు సమాచారం. హత్యకు గురైన ప్రసాద్ సెల్ ఫోన్ గ్రామపొలాల్లోగల బోరుబావిలో గురువారం లభ్యమైంది. దాన్ని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. హత్య జరిగిన నుంచి నేటి వరకు పోలీసుల ముమ్మరంగా తనిఖీలు నిర్వహించడంతో పాటు నిందితులను గుర్తించి వివరాలు సేకరిస్తున్నట్లు తెలిసింది. నిందితులు హతుడి దగ్గర బంధువులని తెలుస్తోంది. అక్రమ సంబంధమే ఇందుకు కారణమని, ఈనేపథ్యంలోఅతని బంధువులే ఈ దారుణానికి పాల్పడినట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. ఈనేపథ్యంలో నిందితులను అదుపులోకి తీసుకొని విచారిస్తున్నారు. మరోవైపు తన కుమారుడి హత్యకు కారకులైన వారిని కఠినంగా శిక్షించాలని ప్రసాద్ కుటుంబ సభ్యులు కోరుతున్నారు.

ప్రేమంటే ఏమిటంటే..



ప్రజాశక్తి - విజయనగరం ప్రతినిధి

- నేడు ప్రపంచ ప్రేమికుల దినోత్సవం
- మితిమీరుతున్న పాశ్చాత్య సంస్కృతి
- చెడుమార్గం పడుతున్న యువత

'ప్రేమంటే ఏమిటంటే... నిను ప్రేమించినాక తెలిసే... అంటూ ప్రియుడు, ప్రియురాలి మధ్య ఆత్మీయ, అనురాగాలను, తీపి గుర్తులను వర్ణించాడు ఓ సినీ గేయ రచయిత. కానీ, నేడు అదే ప్రేమ పేరిట కుర్రకారు వెర్రివేతలు కుటుంబాలను అతలా కుతలం చేస్తున్నాయి. ప్రేమించి మోసం చేసినవారు కొందరైతే. ప్రేమించకపోతే అంతం చేస్తామంటూ బెదిరించినవారు, అంతకు తెగించినవారు మరికొందరు. ఇదే పేరుతో డబ్బులు, కానుకలు గుంజుకుని మోసం చేసినవారూ లేకపోలేదు. ఈనేపథ్యంలో ప్రేమికుల దినోత్సవం, ఆపేరుతో జరుగుతున్న వికృతి చేష్టలు వివరించేదే ఈ కథనం....

సగటు మనిషి జీవితంలో ప్రేమనేది ఒక అందమైన అనుభవం. కానీ, యవ్వన దశలో మనసులో అలజడి రేపేది మాత్రమే జీవితం కాదు. అది ఓ అందమైన లోకం మాత్రమే. ఆ దశలో అనుభూతులు పరస్పరం పంచుకుంటూ జీవితాన్ని మరింత అందంగా తీర్చిదిద్దుకునేందుకు అది ఓ మలుపు కావాలి తప్ప, జీవితం కోల్పోవడానికి, లేదా ప్రాణాలను సైతం తీసేయడానికి ప్రేమ ఎప్పటికీ కాదు... కారాదు... ఇలా ఎంతో మంది ప్రేయసి కోసం ఎన్నో త్యాగాలు చేసినవారు, ప్రియుడి కోసం పరితపించేవారు సమాజంలో ఉన్నారు. కానీ నేటి యువతరంలో ఇటువంటి పరిస్థితులు తగ్గుతున్నాయి. కొందరి ప్రేమ వెర్రితలలు వేస్తోంది.ప్రేమను గుర్తు చేసే ఫిబ్రవరి 14ను కాస్త కార్పొరేట్ శక్తులు వ్యాపార మయం చేశాయి. ప్రేమను సైతం సొమ్ము చేసుకోవడానికి వ్యాపార ప్రపంచం వాలెంటైన్స్ డేకు ఎక్కడా లేని ప్రాచుర్యమూ కల్పిస్తోంది. ఖరీదైన గ్రీటింగులు, పబ్బులు, క్లబ్బులు, హోటళ్లలో ప్రేమికుల రోజు జరుపుకొనేలా ప్రోత్సహిస్తోంది. కానీ, ప్రేమనేది ఒక రోజుతో ముగిసిపోయే సందడి కాదు. అది ఒకనాటితో తీరిపోయే సరదా కాదు. ప్రేమంటే నమ్మకం.. భరోసా. అది ప్రియునికీ, ప్రియు రాలికే పరిమితం కాదు. అన్ని బంధాల మధ్యా వెల్లివిరిసే ఆత్మీయ సుగంధం. కలకాలం కొన సాగాల్సిన అనురాగ బంధాన్ని షికార్లతోనే, ఖరీదైన కానుకల తోనో ముడి ఎట్టడం వ్యాపారమే. ఆ ఆకర్షణలో పడి ప్రేమ అనే భావనను ఒకరోజు హడావుడిగా చేయడం సరైంది కాదు. బాధ్యతాయుతమైన భావనలతో ఎదగడం, సమాజంపై, కుటుం బంపై బాధ్యతతో ఉండడం అన్నిటికన్నా ముఖ్యం.

దేశాల దాటొచ్చిన ప్రేమకు గుర్తు..
ఆ శిలాఫలకం

విధి నిర్వహణలో భాగంగా ఇండియాకు వచ్చిన ఓ బ్రిటీష్ యువ ఇంజినీరు తనకు దూరమైన సహచరి జ్ఞాపకార్థం ఏర్పాటు చేసిన శిలాఫలకం ప్రేమికులకు సందర్శనీయ స్థలంగా మారింది.పాచిపెంట మండలంలోని పి.కోనవలస చెక్‌పోస్టు నుంచి ఒడిశాకు ఘాట్‌రోడ్డు పనుల్లో భాగంగా బ్రిటన్‌కు చెందిన యువ ఇంజినీర్ ఫిలిప్ వైట్‌బెర్డ్ తన ప్రేమికురాలు ఎలిన్ ఎన్‌తో కలిసి వచ్చి పి.కోనవలసలో నివాసం ఉన్నారు. కొన్నాళ్లు తర్వాత ఫిలిప్ సొంతపనిపై స్వదేశానికి వెళ్లాల్సి వచ్చింది. ప్రియుడు స్వదేశానికి వెళ్లిన కొన్నాళ్లకు ఆయన కోసం ఎదురుచూస్తున్న క్రమంలో ఎలిన్ ఎన్ అనారోగ్యం బారిన పడింది. మృత్యువుతో పోరాడుతూ కడసారి ప్రియునికి ప్రేమలేఖ రాసింది. 'నీవు వచ్చినంత వరకు నేను బతికి ఉండలేకపోతున్నాను. నాపై చూపిన ప్రేమ ఎప్పటికీ మరువలేను. మళ్లీ జన్మ ఉంటే నీ భార్యగా పుడతాను. లేదా పైలోకాన మనం ఇద్దరం కలుసుకుని జీవనం సాగిద్దాం' అంటూ రాసింది. బ్రిటన్ నుంచి తిరిగి వచ్చిన ఫిలిప్ ఆమె లేఖ చూసి కన్నీరుమున్నీరుగా విలపించాడు. వారి ప్రేమకు గుర్తుగా ఒక శిలాఫలకంపై చెక్కించాడు. అది నేటికీ ఇక్కడ దర్శనమిస్తుంటుంది.

ఇదీ ప్రేమికుల దినోత్సవ కథ

క్రీస్తుశకం 270లో రోమ్ సామ్రాజ్యాధిపతి కుమార్తెను వాలెంటైన్ అనే సామాన్యుడు ప్రేమిస్తాడు. ఆమె కూడా ఆ యువకున్ని ప్రేమిస్తుంది. వీరి అనుబంధం నచ్చని చక్రవర్తి బతికుండగానే వాలెంటైన్‌ను సమాధి చేయిస్తాడు. ఈ సంఘటన జరిగింది ఫిబ్రవరి 14న. ఈ విషయం విన్న యువరాణి కూడా ఆత్మహత్య చేసుకుంటుంది. వీరి ప్రేమను స్ఫురణకు తెస్తూ పాశ్చాత్య ప్రపంచం 'లవర్స్ డే' అంటూ ప్రత్యేకంగా ఒక రోజును తెరపైకి తెచ్చింది. చరిత్రలో ఇలాంటి ప్రేమ కథలు కోకొల్లలు. అక్బర్ సామ్రాజ్యంలో సలీమ్, అనార్కలి ప్రేమకథ కూడా ఇలాంటిదే. ఈ తరహా దేశీయ ప్రేమగాథలు అనేకమున్నప్పటికీ రోమ్ కథలోని హీరో పేరుతో ప్రేమికుల రోజు జరుపుకోవడానికి పాశ్చాత్య ప్రపంచపు ఆకర్షణ ఒక కారణమైతే, ఇలాంటి విషయాలను వారు ప్రాచుర్యం కల్పించి నంతగా మరెవరూ చేయలేకపోవడం మరో కారణం అంటూ చాలా మంది విశ్లేస్తుంటారు. ఈ నేపథ్యంలో ఏటా ఫిబ్రవరి 14న ప్రేమికుల దినోత్సవం నిర్వహిస్తుంటారు.

అపరాలను మద్దతు ధరకు కొనండి

ప్రజాశక్తి- వేపాడ

అపరాలు పంటలైన మినుము, పెసర పంటలకు మద్దతు ధర కల్పించి కొనాలని ఎపి రైతు సంఘం జిల్లా ఉపాధ్యాక్షులు చల్లా జగన్ గురువారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. మినుము,పెసర పంటకు ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరకు అధికారులు కొనుగోలు చేయాలన్నారు. ప్రభుత్వం క్వింటా పెసలకు రూ.8682, మినుముకు రూ.7400 ధర ప్రకటించగా ప్రయివేట్ మార్కెట్ వ్యాపారులు పెసర క్వింటాకు రూ.7వేలు, మినుములు క్వింటాకు రూ.6,500 కొనుగోలు చేస్తున్నారన్నారు. ఇప్పటికే తుపాను వల్ల చాలా వరకు పంట నష్టం పోయారని, ఇప్పుడు మద్దతు ధర రాక నష్ట పోతున్నారని చెప్పారు. ఇప్పటికయినా తగు చర్యలు తీసుకోని అపరాల రైతులను ఆదుకోవాలని ఆయన కోరారు.

నేడు ఉచిత కంటి వైద్య శిబిరం

ప్రజాశక్తి - వేపాడ

మండల కేంద్రంలోని శ్రీవిక్టరీ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ లో శంకర్ ఫౌండేషన్ కంటి ఆసుపత్రి ఆధ్వర్యంలో శుక్రవారం ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు క్యాంపస్ సూపర్‌వైజర్ తెలిపారు. ఈ వైద్య శిబిరానికి వచ్చిన వారు ఆధార్ కార్డు, రేషన్ కార్డు, ఒక గ్లాసు, జత బట్టలు తీసుకుని రావాలన్నారు. కంటి శస్త్ర చికిత్సలకు ఎంపికైన వారిని బస్సుపై తీసుకెళ్లి ఉచితంగా ఆపరేషన్ చేయించి భోజన సౌకర్యాలు కల్పించి రెండు రోజుల తర్వాత తిరిగి వేపాడ మండల కేంద్రానికి తీసుకొచ్చే బాధ్యత తమదని చెప్పారు. ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని కోరారు.

ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేసుకోవాలి

ప్రజాశక్తి వేపాడ

ప్రతి రైతూ ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని వివిఎ కోమలి అన్నారు. గురువారం సంగరాయి రైతు భరోసా కేంద్రం వద్ద ఫార్మర్ రిజిస్ట్రేషన్లను చేశారు. రైతులకు యునిక్ నంబరు ఇస్తారని దీని ద్వారా ప్రభుత్వం నుంచి రావాల్సిన పథకాలకు అర్హత సాధిస్తారన్నారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

ప్రజాశక్తి-బొబ్బిలి

గొల్లపల్లి సబ్ స్టేషన్ నుంచి బొబ్బిలి పట్టణానికి విద్యుత్ సరఫరా అయ్యే ఫీడర్ లైన్ కింద చెట్టు కొమ్మలు తొలగించేందుకు శుక్రవారం విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని విద్యుత్ శాఖ ఇఇ ఆవాల అనంతరావు ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 2గంటల వరకు రత్నాలనగర్, సిరిపురపువీధి, బలిజిపేట రోడ్డు, పాత బొబ్బిలి, ఆకుల రెల్లివీధి ప్రాంతాలకు విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని, సహకరించాలని ప్రజలను కోరారు.

నెల్లిమర్ల: నెల్లిమర్ల, రామతీర్థం సబ్ స్టేషన్ పరిధిలో శుక్రవారం విద్యుత్ అంతరాయం కలుగుతుందని ఈఈ పి.త్రినాథరావు ప్రకటనలో తెలిపారు. రామతీర్థం సమీపంలోని డి.నెలివాడ 33/11/ కెవి సబ్ స్టేషన్ పరిధిలో ఎస్ఎస్‌హెచ్ క్యూ ఫీడర్ లైన్ వ్యవసాయం విద్యుత్ లైన్ వేరు చేసే పనుల నిమిత్తం విద్యుత్ అంతరాయం ఉంటుందని తెలిపారు. సబ్ స్టేషన్ పరిధిలో రామతీర్థం, సీతారామునిపేట, తంగుడుబిల్లి గ్రామాల్లో ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 5గంటల వరకు విద్యుత్తు సరఫరా నిలిపివేస్తామన్నారు.

పోస్టల్ పథకాలు చేరువ చేయాలి

ప్రజాశక్తి- మెంటాడ

పోస్టల్ డిపార్ట్‌మెంట్ అందిస్తున్న పథకాలు ప్రజలకు చేరువ చేయాలని గజపతినగరం సబ్ డివిజన్ పోస్టల్ ఇన్‌స్పెక్టర్ బి.ఉపేంద్ర అన్నారు. గురువారం ఆయన చల్లపేట సబ్ పోస్టాఫీసులో మెంటాడ, చల్లపేట సబ్ పోస్ట్ ఆఫీసుల సిబ్బందితో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ నెల 19,20 తేదీలలో జరగనున్న పోస్టల్ లైఫ్ ఇన్సూరెన్స్ మేళాను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో చల్లపేట, మెంటాడ పోస్ట్ మాస్టర్లు సత్యం, సాయికృష్ణ, మెయిల్ ఓవర్సీర్స్ ఈశ్వరరావు, సురేష్, సిబ్బంది పాల్గొన్నారు.

మా వేతనాలు చెల్లించండి

ప్రజాశక్తి-విజయనగరం టౌన్

జిల్లాలో ఉన్న పంచాయతీ కార్యదర్శుల్లో 38మందికి గత 3 నెలలుగా కార్యదర్శులకు జీతాలు రాకపోవడం వల్ల జిల్లా పంచాయతీ కార్యదర్శుల సంఘం నాయకులు డిప్యూటీ డైరెక్టర్ ఆర్ఎస్ఎ కుమార్‌కు వినతి అందజేశారు. దీనికి జిల్లా ఖజానాధికారి శానుకూలంగా స్పందించి సంబధిత తాలూకా ఖజానా అధికారులతో మాట్లాడారు. సమస్యలు అడిగి తెలుసుకొన్నారు. పై అధికారులకు ఈ సమస్యలను నివేధించి వీలైనంత త్వరలో సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు యర్ర రమణ, ట్రెజరర్ తాడ్డి వెంకటరావు, అసోసియేట్ ప్రెసిడెంట్ జి.రఘుబాబు, జిల్లా ఉపాధ్యక్షులు ఎం.జగదీశ్, ఎన్‌జిఒ జిల్లా ఉపాధ్యక్షులు ఎల్.తౌడు, జిల్లా, మండల కార్యవర్గసభ్యులు పాల్గొన్నారు.

గంజాయితో వ్యక్తి అరెస్టు

గంట్యాడ: గంజాయిని అక్రమంగా తరలిస్తున్న బొండపల్లి మండలం కొత్తపాలెం గ్రామానికి చెందిన బండారు రాము అనే వ్యక్తిని తామరపల్లి జంక్షన్ వద్ద అరెస్ట్ చేశామని గంట్యాడ పోలీసులు తెలిపారు. అతని వద్ద నుండి 1300 గ్రాముల గంజాయిని సీజ్ చేసి జ్యుడీషియల్ రిమాండ్‌కు అతన్ని తరలించామని చెప్పారు.

అరటి తోట దగ్ధం

పూసపాటిరేగ: మండలంలోని కొప్పెర్లలో అడ్డగర్ల గోపి అనే రైతుకు చెందిన ఎకరం అరటి తోట గురువారం అగ్నికి ఆహుతైంది. తోట సమీపంలోని చెత్తని తగలపెడుతుండగా అగ్నికీలలు ఎగిరి అరటి తోటపై పడ్డాయి. దీంతో తోట దగ్ధమైందని స్థానికులు చెబుతున్నారు. గ్రామస్తులు అగ్నిమాపక శాఖకు సమాచారం ఇవ్వడంతో వెంటనే వచ్చి మంటలను అదుపు చేశారు. తోటలో అరటితోపాటు కొబ్బరి, టేకు మొక్కలు ఉన్నాయని బాధితులు వాపోతున్నారు. అధికారుల స్పందించి నష్టపరిహారం ఇప్పించాలని కోరుతున్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

విజయనగరం కోట : మండలంలోని గొట్లాం బైపాస్ రోడ్డు వద్ద గురువారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి చెందారు. ఆటో డివైడర్‌ను ఢీకొట్టి బోల్తా పడడంతో ఆటో కింద పడి డ్రైవర్ దత్తిరాజేరు మండలం వింధ్యవాసి గ్రామానికి చెందిన తెర్లి సూర్యనారాయణ మృతి చెందాడు. ఆటోలో ప్రయాణిస్తున్న మరో నలుగురికి తీవ్ర గాయాలయ్యాయి. పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని పరిశీలించారు. క్షతగాత్రులను జిల్లా కేంద్రాస్పత్రికి తరలించారు. ఎస్ఐ మహేష్ కేసు దర్యాప్తు చేస్తున్నారు.

అనుమానాస్పదంగా వ్యక్తి మృతి

విజయనగరం కోట: గాజులరేగకు చెందిన కర్ణపు సూరిబాబు(47) అనుమానస్పదంగా మృతి చెందాడని అతని భార్య బంగారు లక్ష్మీ గురువారం ఫిర్యాదు చేసినట్లు 2వ పట్టణ సిఐ శ్రీనివాసరావు తెలిపారు. సూరిబాబు తన కుమారుడు సాయితో కలిసి ఉంటూ ఇరువురు కలిసి మద్యం సేవించారు. అయితే కొద్ది సేపటి తరువాత సూరిబాబు అనుమానాస్పదంగా మృతి చెందినట్లు ఆమె ఫిర్యాదులో పేర్కొందన్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కేంద్రాస్పత్రికి తరలించి కేసు దర్యాప్తు చేస్తున్నామన్నారు.

ఈ నెల రోజులే కీలకం

● పక్కా ప్రణాళికతో చదివితే పదికి పది పాయింట్లు ●ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ డివిఎస్ అరుణ

ప్రజాశక్తి- మెరకముడిదాం

మార్చి 17వ తేదీ నుంచి జరగబోవు పదో తరగతి పరీక్షలకు ఈ నెల రోజులు చాలా కీలకమని, ఈ సమయాన్ని సద్వినియోగం చేసుకొని పక్కా ప్రణాళికతో చదివితే పదికి పది సాధించటం చాలా సులువు అని గర్భాం ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ డివిఎస్ అరుణ అన్నారు. ఈ సందర్భంగా తమ పాఠశాలలో పదో తరగతి చదువుతున్న విద్యార్థులకు ఏవిధమైన ప్రణాళికతో వెళుతున్నారో ప్రజాశక్తికి వివరించారు. గడచిన కొద్ది రోజులుగా ఎస్‌సిఇఆర్‌టి రూపందించిన వంద రోజులు ప్రణాళికను అనుసరిస్తూ రివిజన్ టెస్టులు నిర్వహిస్తున్నామని తెలిపారు. విద్యార్థులకు పెడుతున్న ఎఫ్ఎ, ఎస్ఎ టెస్టు ద్వారా వారి ప్రగతిని దృష్టిలో ఉంచుకొని ఎ, బి, సి, డి గ్రేడ్‌లుగా మొత్తం తరగతిని విభజించామన్నారు. సి, డి గ్రేడ్ విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్లు తెలిపారు. వీరి కోసం సులువుగా రాసే విధంగా మెటీరియల్‌ను చిన్న చిన్న వాఖ్యాలుగా తయారు చేసి వారికి అందించి ఎస్‌సిఇఆర్‌టి వారి బ్లూ ప్రింట్ ప్రకారం ఏఏ పాఠాల్లో ఎన్ని మార్కులు ప్రశ్నలు వస్తాయో వాటిపై దృష్టి సారించి విద్యార్థులచే సాధన చేయిస్తున్నామన్నారు. సైన్స్ విషయానికి వస్తే భౌతిక రసాయనిక శాస్త్రాలలో వ్యాసరూప ప్రశ్నలు మూడు యూనిట్లు చదువు కుంటే మూడు, ఎనిమిది మార్కుల ప్రశ్నలను రాసే అవకాశం ఉంటుందని సూచించారు. ఈ ఏడాది సైన్స్ పరీక్ష రెండు రోజులు నిర్వహించడం విద్యార్థులకు చాలా మంచిదన్నారు. ముఖ్యంగా ఒక్కొక్క టీచర్ పది మంది విద్యార్థులను దత్తత తీసుకొని వారి తల్లి తండ్రులతో మాట్లాడుతూ విద్యార్థులను సన్నద్ధం చేస్తున్నామన్నారు. భౌతిక రసాయనిక శాస్త్రం టీచర్ ఎవిఆర్ మాట్లాడుతూ, భౌతిక రసాయనిక శాస్త్రంలో ముఖ్యంగా మెగ్నటిక్, మెటల్స్ అండ్ నాన్మెటల్స్, ఎలక్ట్రిసిటీ కార్బన్ అండిట్స్ కాంపౌండ్ ఆర్ కెమికల్ రియాక్షన్స్ మీద విద్యార్థులు సులభంగా రాయవచ్చునన్నారు. బయాలజీ టీచర్ శాంతి నివేదిత మాట్లాడుతూ హెరిడిటీ, లైఫ్ ప్రాసెస్ రిప్రోడక్షన్స్, ఎక్స్‌క్రియేషన్ పాటాలు నుండి రెండు వ్యాసరూప సమాధాన ప్రశ్నలు వస్తాయని, డైగ్రమ్స్ కూడా ప్రొపెర్‌గా ప్రిపేర్ అవ్వాలని విద్యార్థులకు సూచించారు. ఎటువంటి ఒత్తిడీ లేకుండా పరీక్షలు రాయగలిగితే విజయం సాధించడం సాధ్యమవుతుందన్నారు.

పంచాయతీ కార్యదర్శులతో సమావేశం

ప్రజాశక్తి- రాజాం

స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిడిఒ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో గురువారం డిపిఒ వెంకటేశ్వరరావు పంచాయతీ కార్యదర్శులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డిపిఒ మాట్లాడుతూ కార్యదర్శులకు స్వామిత్వ గ్రామ కంఠంలో నివసిస్తున్న వారికి ప్రాపర్టీ కార్డ్స్ పంపిణీ పై ఆన్లైన్ శిక్షణ కార్యక్రమం నిర్వహించామన్నారు. ఈ మేరకు హౌస్ టాక్స్ కలెక్షన్, సచివాలయం పరిధిలో పెండింగ్ ఉన్న హౌస్ హోల్డ్ జియో సర్వే, మిస్సింగ్ సిటిజన్ డేటా ఎంట్రీ పై రివ్యూ చేశారు. ఈ సమావేశంలో పంచాయతీ కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.

విజయగౌరిని గెలిపించాలని ప్రచారం

ప్రజాశక్తి - వంగర

ఈ నెల 27న జరగబోయే ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పిడిఎఫ్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న కోరెడ్ల విజయగౌరికి మొదటి ప్రాధాన్యతా ఓటును వేసి గెలిపించాలని కోరుతూ మండలంలో యుటిఎఫ్ నాయకులు ప్రచారం చేశారు. ఇదులో భాగంగా గురువారం కెజిబివి, వివేక్ మాస్టర్ మైండ్స్ పాఠశాలల్లో యుటిఎఫ్ మండల శాఖ ఆధ్వర్యంలో విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా యుటిఎఫ్ మండల ప్రధాన కార్యదర్శి పెంకి గౌరీశంకరరావు మాట్లాడుతూ ఉద్యోగ, నిరుద్యోగ, కాంట్రాక్టు ఔట్సోర్సింగ్ ఉపాధ్యాయుల సమస్యలపై జరుగుతున్న మన పోరాట వానిని శాసనమండలిలో ప్రశ్నించే గొంతు పిడిఎఫ్ ఎమ్మెల్సీలు మాత్రమే అని గుర్తు చేశారు. ఏ ప్రభుత్వమైనా విద్యావ్యతిరేఖ విధానాలను అమలు చేయడానికి ప్రయత్నించినా వాటిని వ్యతిరేకిస్తూ సమస్యల సాధనకు కృషి చేయగల సమర్థవంత ఉద్యమ నాయకురాలు కోరెడ్ల విజయగౌరీ అని ఆమెను తప్పనిసరిగా గెలిపించాలని ఉపాధ్యాయులను అభ్యర్థించారు. ఈ ప్రచార కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు సీర అప్పలనాయుడు, కన్వీనర్ బి చంద్రమౌళి, జిల్లా కౌన్సిల్ సభ్యులు డి వెంకటరమణ, కె సత్యం నాయుడు, టి.దుర్గారావు, బి అప్పారావు, భాస్కరం రావు, మండల కార్యదర్శిలు జి జగన్మోహన్ రావు, పి శ్రీరామమూర్తి తదితరులు పాల్గొన్నారు.

వేపాడ: మండలంలోని బొద్దాం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో యుటిఎఫ్ నాయకులు ఎమ్మెల్సీగా పోటీ చేస్తున్న విజయగౌరిని గెలిపించాలని గురువారం ప్రచారంచ చేశారుఎ. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

రమణ పాటలతో యువతలో చైతన్యం

ప్రజాశక్తి - చీపురుపల్లి

పాటను విడుదల చేస్తున్న వైసిపి నాయకులు

మన ప్రాంతానికి చెందిన పల్సర్ బైక్ రమణ తన రచన, పాటలతో మంచి గుర్తింపు తెచ్చుకోవడంతో పాటు యువతలో చైతన్యం తీసుకు వస్తున్నారని వైసిపి జిల్లా కార్యదర్శి వలిరెడ్డి శ్రీనివాస నాయుడు అన్నారు. పల్సర్ బైక్ రమణ రచించి పాడిన 'మాట వినవే మాలక్ష్మీ' ఫుల్ సాంగ్‌ని శ్రీనివాసనాయుడు గురువారం పట్టణంలో రిలీజ్ చేశారు. ఆర్ఆర్ క్రియేషన్స్ బ్యానర్‌లో పల్సర్ బైక్ రమణ లిరిక్స్ రాసి, ఆలపించిన మాట వినవే మహాలక్ష్మి అనే పాట చాలా బాగా ఉందని అన్నారు. ఈ సందర్భంగా రమణ మాట్లాడుతూ శ్రీను అన్నయ్యతో సాంగ్ రిలీజ్ చేయడం తన అదృష్టంగా భావిస్తున్నానన్నారు. ఫుల్‌సాంగ్ బాగా వచ్చిందని చాలా కష్టపడి ఇష్టంగా చేసిన సాంగ్ ఇది అని మా కష్టం వృథా కాకుండా అందరు సపోర్ట్ చేసి ఆశీర్వదిస్తారని కోరుతున్నామని రమణ అన్నారు. వలిరెడ్డి శ్రీనివాసనాయుడు మాట్లాడుతూ పల్సర్ బైక్ రమణ అందరికీ సుపరిచితులని ఏదైతే కష్టపడి గ్రామీణ ప్రాంతంలో పుట్టి చీపురుపల్లి ప్రాంతంలో మంచి రైటర్‌గా జానపద గాయకుడిగా, ఈరోజు సినీ ఫీల్డ్‌లోకి వచ్చి మంచి మంచి పాటలు రాస్తు అందరి మన్ననలు పొందుతున్నారని అన్నారు. ఇంత వరకు మాస్ సాంగ్స్ పాడిన పల్సర్ బైక్ రమణ ఇప్పుడు మాట వినవే మా లక్ష్మి అనే పాటతో తనలో ఉన్న కొత్త తనాన్ని పరిచయం చేశారన్నారు.

రమణ మాస్ సాంగ్స్‌కే పరిమితం అనుకున్న వారు అందరకి ఈ సాంగ్‌తో ఏ పాటైనా అవలీలగా పాడగలరని నిరూపించా రన్నా రు. ఈ కార్యక్రమంలో కోరుకొండ దాల య్య, గవిడి సురేష్, ప్రభాత్ కుమార్, పొడిమిటీవలస గణేష్, డబ్బాడ ఆనంద్, ఆగత గణపతి, కుర్మా కిరణ్, వెంకీ, చక్రి, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

రైతులకు బీమా ఇవ్వాలి

ప్రజాశక్తి- బొబ్బిలి

అపరాలు పంటలు నష్టపోయిన రైతులకు బీమా వర్తింపజేయాలని రైతు సంఘం జిల్లా అధ్యక్షులు ఎస్.గోపాలం డిమాండ్ చేశారు. స్థానిక సిఐటియు కార్యాలయంలో గురువారం ఆయన మాట్లాడుతూ డిసెంబర్‌లో కురిసిన వర్షాలకు అపరాలు పంటకు తీవ్ర నష్టం జరిగిందన్నారు. వర్షాలకు పంట నష్టం జరగడంతో పెట్టుబడులు కూడా రావడం లేదన్నారు. రైతులతో పంటల బీమా చేపించుకున్నప్పటిక నష్టపోయిన పంటలకు బీమా చెల్లించడం లేదన్నారు. ప్రభుత్వం తక్షణమే పంట నష్టంపై సమగ్ర దర్యాప్తు చేసి రైతులకు పంట నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేనిచో పోరాటం చేస్తామన్నారు. కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు రెడ్డి త్రినాథ, వుడుమల ప్రసాద్, పరశురాం పాల్గొన్నారు.

ఎఐ ప్రాధాన్యతపై కార్యశాల

ప్రజాశక్తి-విజయనగరం టౌన్

డిజైన్ థింకింగ్, నేటి సమాజానికి ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్సు ప్రాముఖ్యత అనే అంశంపై జెఎన్‌టియు గురజాడ విశ్వవిద్యాలయంలో ఐక్యూ ఎసి ఆధ్వర్యాన రెండురోజుల సాంకేతిక కార్యశాల నిర్వహించినట్లు రిజిస్ట్రార్ ప్రొఫెసర్ జి.జయసుమ తెలిపారు. కార్యక్రమానికి సాంకేతిక వక్తలుగా ఎస్ ఆర్ ఎం యూనివర్సిటీ నిపుణుల బృందం వ్యవహరించారు. కృత్రిమ మేధా ప్రాముఖ్యత , సమాజ అవసరాలకు అనుగుణమైన సృజనాత్మక ఆలోచనలు, వాటిని కార్యరూపం దాల్చడంలో కావలిసిన నైపుణ్యాలను ఈ కార్యశాలలో ఇంజినీరింగ్, ఎంబిఎ విద్యార్థులకు భోదించారు. కార్యక్రమంలో ఇన్‌ఛార్జి వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ డి.రాజ్యలక్ష్మి, జి.జయసుమ, ప్రిన్సిపాల్ డాక్టర్ ఆర్. రాజేశ్వర రావు , కోఆర్డినేటర్ , ఎంబిఎ విభాగాధిపతి డాక్టర్ పి. శ్రీదేవి పాల్గొన్నారు.

జెఎన్‌టియులో మహిళా దినోత్సవం

నైటింగేల్ ఆఫ్ ఇండియా సరోజినీ నాయుడు జయంతిని పురస్కరించుకొని జెఎన్‌టియులో జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. తొలుత సరోజిని నాయుడు చిత్ర పటానికి యూనివర్సిటీ ఇన్‌ఛార్జి వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ డి. రాజ్యలక్ష్మి పూలమాల వేసి నివాళ్లు అర్పించారు. ఈ సందర్భంగా ఇన్‌ఛార్జి వైస్ - ఛాన్సలర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ప్రతీ ఒక్కరు సరోజిని నాయుడు జీవితాన్ని ఆదర్శంగా తీసుకుని దేశం కోసం పాటు పడాలన్నారు. రిజిస్ట్రార్ ఆచార్య జి.జయసుమ మాట్లాడుతూ, ప్రతీ ఒక్కరు మహిళ ప్రాముఖ్యతను తెలుసుకోవాలన్నారు. కళాశాల ఇంఛార్జి ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఆర్. రాజేశ్వరరావు, మహిళా సాధికారత, ఫిర్యాదుల విభాగం కో-ఆర్డినేటర్ డాక్టర్ బి.నళిని, వివిధ విభాగాల అధిపతులు పాల్గొన్నారు.

జెఇఇలో హరితేజ ప్రతిభ

ప్రజాశక్తి- డెంకాడ



మండలంలోని పినతాడివాడ గ్రామానికి చెందిన మీసాల హరితేజ జెఇఇ మెయిన్స్‌లో 99.88 శాతం పర్సంటేల్ సాధించాడు. ఈ సందర్భంగా తల్లిదండ్రులు సురేష్, అరుణతోపాటు కుటుంబ సభ్యులు, గ్రామస్తులు అభినందించారు. హరితేజ ఒకటో తరగతి నుంచి 10వ తరగతి వరకు విజయనగరం ఫోర్టి సిటిలో చదివాడు. పదవ తరగతిలో 10/10 మార్కులతో పాఠశాలలో ప్రథమ స్థానం సంపాదించాడు. విశాఖపట్నం జిల్లా తగరపువలస దగ్గర ఉన్న శశి కళాశాలలో ఇంటర్మీడియట్ చదువుతున్నాడు. తల్లిదండ్రులు వ్యవసాయ కూలీలు. తమ కుమారుడికి జెఇఇ మెయిన్స్‌లో ర్యాంకు రావడంతో సంతోషం వ్యక్తం చేశారు. ఆ కళాశాలలో జెఇఇ మెయిన్స్‌లో రెండవ ర్యాంకు సాధించడంతో కళాశాల అధ్యాపకులు మేనేజ్మెంట్ ప్రిన్సిపాల్ తోటి విద్యార్థులు హరితేజను అభినందించారు.

పాఠశాలలను రక్షించుకోవాలి

ప్రజాశక్తి - రామభద్రపురం

ప్రభుత్వ పాఠశాలలు, విద్యారంగాన్ని రక్షించుకునే బాధ్యత తల్లిదండ్రులు, ఉపాధ్యా యులదేనని, అందుకోసం పోరాటాలకు సిద్ధంగా ఉండాలని ఎపిటిఎఫ్ రాష్ట్ర అకడమిక్ కన్వీనర్ జెసి రాజు పిలుపునిచ్చారు. గురువారం ఆయన బూసా యవలస పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం జీవో 117 ద్వారా ప్రభుత్వ పాఠశాల విద్యారంగాన్ని రూపురేఖలు మార్చేసి విచ్చిన్నం చేస్తే, ప్రస్తుత ప్రభుత్వం 117 జీవో మరింత విచ్చిన్నం చేసేదిగా ఉందన్నారు. కేబినెట్ సమావేశాల్లో ఉద్యోగ, ఉపాధ్యాయ సమస్యలను తప్పనిసరిగా చర్చించాలని, మధ్యంతర భృతిని ప్రకటించాలని, 12వ వేతన సంఘాన్ని నియమించాలని ఆయన డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు జోగినాయుడు, రామభద్రపురం మండల శాఖ అధ్యక్షులు చెల్లూరి ప్రసాద్, ప్రధాన కార్యదర్శి భక్తదర్శనం, రామ్మూర్తి తదితరులు పాల్గొన్నారు.

సీసీ కెమెరాలు ఏర్పాటు

ప్రజాశక్తి- డెంకాడ

మండలంలోని పినతాడివాడ జంక్షన్ వద్ద ఎలక్ట్రికల్ ఎఇ అప్పలస్వామి సపోర్ట్‌తో రెండు సీసీ కెమెరాలు, పోలీస్ స్టేషన్ ఎదురుగా విజయనగరం నుంచి నాతవలసవైపు వెళ్లే ప్రధాన రహదారిలో ఒక సీసీ కెమెరాను ఏర్పాటు చేశామని ఎస్ఐ ఎ.సన్యాసినాయుడు తెలిపారు. ఏముంగినాపల్లి జంక్షన్ వద్ద, డి.కొల్లాం గ్రామానికి చెందిన కొండపు అప్పన్న, ఏ హరీష్ సాయంతో 2 సీసీ కెమెరాలు ఏర్పాటు చేశామన్నారు.

సర్పంచ్ చెక్ పవర్ రద్దు

ప్రజాశక్తి- మెంటాడ

మండలంలోని పెదచామాలాపల్లి సర్పంచ్ బాయి తవుడమ్మ చెక్ పవర్ రద్దు చేసినట్లు ప్రభుత్వ ఆదేశాలు జారీ అయ్యాయి. సర్పంచ్ తవుడమ్మ సాధారణ నిధులు, 14, 15వ ఆర్థిక సంఘం నిధులను దుర్వినియోగం చేసినట్లు విచారణలో రుజువు కావడంతో చెక్ పవర్ రద్దు చేశారు. ఎటువంటి అనుమతులూ లేకుండా తమకు అనుకూలంగా వున్న పేరుతో బిల్లులను డ్రా చేసారన్న ఆరోపణలపై విచారణ చేయడంతో రుజువైంది. దీంతో సర్పంచ్ తవుడమ్మ పై చర్యలు తీసుకోవాలని ప్రభుత్వ ఆదేశాలు జారీ చేసింది.

సిరిమాను వృక్షం తరలింపు

ప్రజాశక్తి- గంట్యాడ

మార్చి నెలలో జరగనున్న గంట్యాడ ఎల్లమాంబ సిరిమానోత్సవం కోసం గొడియాడ గ్రామంలోని చప్పా రామకృష్ణ తోటలో గుర్తించిన సిరిమాను వృక్షానికి గురువారం ఉత్సవ నిర్వాహకులు, గంట్యాడ, గొడియాడ గ్రామ పెద్దలు, యువత భక్తులు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. గంట్యాడ నుంచి ఉత్సవ నిర్వాహకులు గ్రామ పెద్దలు యువత భక్తులతో గొడియాడ గ్రామానికి చేరుకుని ఎల్లమాంబ ఆలయ పూజారి కొండబాబు సిరిమాను వృక్షానికి పూజలు జరిపిన అనంతరం గొడ్డలితో మూడు వేట్లు వేశారు. అనంతరం సిరిమాను వృక్షం సేకరణ చేశారు. మంత్రి కొండపల్లి శ్రీనివాస్ తండ్రి, మాజీ ఎంపిపి కొండపల్లి కొండలరావు సిరిమాను వృక్షాన్ని దర్శించి పూజలు చేశారు. సేకరించిన సిరిమానును గొడియాడ సర్పంచ్ వెంకటేష్ ఆధ్వర్యంలో గ్రామస్తులు గ్రామా పురవీధుల్లో ఊరేగించారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

జర్నలిస్ట్ కుటుంబానికి ఆర్థిక సాయం

ప్రజాశక్తి-విజయనగరం టౌన్

వార్త దినపత్రికలో పనిచేస్తూ ఇటీవల బ్రెయిన్ స్ట్రోక్‌కు గురై తిరుమల-మెడికవర్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న జర్నలిస్ట్ శ్రీను కుటుంబానికి సహచర జర్నలిస్టులు, కొంతమంది మానవతవాదులు ఆర్థిక సాయం అందించారు. గురువారం శ్రీను చికిత్స పొందుతున్న ఆసుపత్రికి చేరుకొని అతని కుటుంబ సభ్యులను కలిసి అయన ఆరోగ్య పరిస్థితి తెలుసుకున్నారు శ్రీను సతీమణికి రూ.50వేలు ఆర్థిక సహాయం అందజేశారు. అనంతరం హాస్పిటల్ బిల్ తగ్గింపు విషయమై ఆస్పత్రి యాజమాన్యంతో మాట్లాడారు. ఈ సందర్భంగా శ్రీను సతీమణి తన భర్త కోసం సహాయార్థం ఎంతోమంది సహచర జర్నలిస్టులు ముందుకు రావడం చాలా ఆనందంగా ఉందని, సహాయం చేసిన వారందరికీ ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో జర్నలిస్టులు ఎంఎంఎల్ నాయుడు, కోటేశ్వరరావు, కె.రమేష్‌నాయుడు, శివప్రసాద్, ఎంఎస్ఎన్‌రాజు, నాగేంద్రప్రసాద్, హేమంత్ కుమార్, దయాకర్, గోవిందరావు, ప్రతాప్, హరీష్ తదితరులు పాల్గొన్నారు.

ఇంటింటికీ వికలాంగుల సర్వే

ప్రజాశక్తి- రేగిడి

మండలంలోని లక్ష్మింపురంలో మండల బృందం గురువారం ప్రతి ఇంటికీ వెళ్లి పక్కాగా సర్వే నిర్వహించింది. ఈ సర్వేలో రేగిడి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిహెచ్‌ఒ సుందరేశ్వరరావు, హెల్త్ సూపర్వైజర్ అప్పారావు, న్యాయవాదులు, అంగన్వాడీ, విద్యాశాఖ సిబ్బంది పాల్గొని వికలాంగుల వివరాలను ఆరా తీస్తున్నారు. ఈ నెల 24వ వరకు ఈ సర్వే ఉంటుందని తెలిపారు. పుట్టిన బిడ్డ నుండి 18 సంవత్సరాల వరకు పుట్టుకతో వచ్చే లోపాలు, పోషకాహార లోపాలు, బాల్యంలో వచ్చే వ్యాధులు, అభివృద్ధి లోపాలతో బాధపడే వారిని గుర్తించి విజయనగరం ప్రారంభ దశ చికిత్స కేంద్రం (డైస్)కు వైద్యం కోసం తరలిస్తామని తెలిపారు. కార్యక్రమంలో ఏసి సూర్యారావ, పారా మెడికల్ వాలంటీర్లు పాల్గొన్నారు.

వికలాంగులకు రవాణా భత్యం అందజేత

ప్రజాశక్తి - గజపతినగరం

మండలంలోని మరుపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న 12 మంది వికలాంగ విద్యార్థులకు ప్రభుత్వం మంజూరు చేసిన రవాణా భత్యం గురువారం అందజేశారు. ఒక్కరికి రూ.3వేలు చొప్పున ఎంఇఒలు ఎస్.విమలమ్మ, బి.సాయి చక్రధర్ చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు నాగమణి, పీడీ సత్యనారాయణ, సిఆర్‌పి నారాయణరావు తదితరులు పాల్గొన్నారు.

మత్తు పదార్థాలతో జీవితాలు నాశనం

ప్రజాశక్తి - వంగర

మత్తు పదార్థాలతో జీవితాలు నాశనమవుతాయని రాజాం రూరల్ సిఐ హెచ్.ఉపేంద్రరావు అన్నారు. సంకల్పం కార్యక్రమంలో భాగంగా మండలంలోని మడ్డువలసలో ప్రజలకు గురువారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మత్తు పదార్థాలు గంజాయి వంటి వాటి జోలికి వెళ్తే వచ్చే అనర్థాలు గూర్చి వివరించారు. సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వంగర ఎస్ఐ షేక్ శంకర్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

చట్టాలపై అవగాహన అవసరం

గజపతినగరం: విద్యార్థులకు చట్టాలపై అవగాహన ఎంతో అవసరమని స్థానిక ఎస్ఐ కె.లక్ష్మణరావు అన్నారు. సంకల్పం కార్యక్రమంలో భాగంగా స్థానిక ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో చట్టాలపై గురువారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఫోక్సో, రహదారి భద్రత వంటి చట్టాలపై వివరించారు. విద్యార్థి దశ ఎంతో కీలకమైనదని, విద్య ద్వారానే ఉన్నత శిఖరాలకు చేరుకోవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సి.హెచ్. రమేష్ కుమార్, ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రతిపాదనలు సిద్ధం చేయాలి

ప్రజాశక్తి - రామభద్రపురం

జాతీయ ఉపాధి హామి పథకం కింద మండలంలో ఉన్న 22 గ్రామ పంచాయతీల్లో కొత్త పనులకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఎంపిడిఒ రత్నం ఆదేశించారు. మండల పరిషత్ కార్యాలయంలో ఉపాధిహామి పథకం ఎపిఒ, టెక్నికల్ అసిస్టెంట్లు, ఈసీలతో గురువారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇప్పటి వరకు ఎన్ని పనులు పూర్తయ్యాయి, ఇంకా ఎన్ని పెండింగ్‌లో ఉన్నాయన్న దానిపై ఆరా తీశారు. ముఖ్యంగా గోకులాలు ఈ నెలాఖరులోగా పూర్తిచేయాలని తెలిపారు. వేతనదారులకు కనీస కూలీ రూ.300లు వచ్చే విధంగా సిబ్బంది చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతీ కుటుంబానికి వంద రోజులు పని కల్పించే విధంగా చర్యలు చేపట్టాలని, ప్రతీ శుక్రవారం వేత నదారులతో సమావేశం ఏర్పాటు చేసి వారి విధులు, పనులు, వారి సమస్యలపై చర్చించాలని సూచించారు. ప్రాధాన్యతాపరంగా పనులు మంజూరు చేసి పని దినాలు పెంచాలన్నారు. ఈ ఆర్థిక సంవత్సరంలో ఫిష్, ఫారంపాండ్స్, రింగ్ ట్రెంచిలు, షోప్‌ఫిట్స్ నిర్మాణాలు, హార్టికల్చర్ పనులపై దృష్టి సారించాలని సూచించారు. ముఖ్యంగా పనుల్లో నాణ్యత ఉండే విధంగా సిబ్బంది చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో ఎపిఒ త్రినాథరావు, టెక్నికల్ అసిస్టెంట్ ఎం.సత్యవతి పాల్గొన్నారు.

IN THE HON'BLE COURT OF THE PRINCIPAL SENIOR CIVIL JUDGE AT: VIZIANAGARAM
I.A.544/2022 in O.S.467/2012

Between:
Gurajada Madhusudana Rao ...Petitioner/2nd Defendant
And:
Gurajada Venkata Lakshmi and 2 others ...Respondents/Plaintiffs
Gurajada Meenakshi and 3 others ...Respondents/Defendants 1,3 to 5

NOTICE

To,
R-4: Gurujada Meenakshi,
W/o. late Hemachandra Charyulu,
R/at D.No.16-3-20, Katika Veedhi,
Vizianagaram.
R-5: Smt. Patnala Amrutha Valli,
W/o. Kameswara Rao,
R/at D.No.16-3-20, Katika Veedhi,
Vizianagaram.
R-7: Smt. Nakka Naga Srivalli,
W/o. Venkata Ramana,
R/at D.No.16-3-20,
Katika Veedhi, Vizianagaram.

Take notice that the petitioner/2nd defendant filed the above I.A. against you, the above respondents to condone a delay of 1460 days in filing the petition to set aside the ex-parte decree dated 05-06-2018 passed in the above suit and the said I.A. stands posted to **04-03-2025** for your appearance. Therefore, you are hereby required to appear before the Hon'ble Court either in person or through duly instructed Advocate on **04-03-2025** at **10:30 A.M** in the above Court to answer all material questions, failing which the above I.A. will be heard and determined in your absence.

(By Order of the Hon'ble Court)
P. V. RAJAGOPAL,
Advocate
Visakhapatnam,
Cell: 98482 65456.

మహారాజశ్రీ చీపురుపల్లి జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
O.S. 128/2023

Between:
Yelakala Appalanarasamma ...Plaintiff.
And:
Yelakala Kannayya and others ....Defendants.

ప్రకటన

పై నెంబరు దావాలో 4వ ప్రతివాదికి ప్రోసెస్ నాలుగైదు పర్యాయములు కట్టినను నోటీసులు అందనందువలన వాది కోరిన ప్రకారము పేపరు ప్రకటన ఆర్డరు వేసినారు. సదరు పేపరు ప్రకటన అంశముల ప్రకారము ఓ.యస్. 128/2023 గలది తే.24-2-2025 దీన మహారాజశ్రీ చీపురుపల్లి జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో వాయిదా కలదు. సదరు వాయిదాకు 4th defendant Yelakala Ramu d/o Late Thavudu, aged about 24 years, Cultivation, residing at Peripi village, Cheepurupalli Mandal, Vizianagaram District పర్సనల్‌గా గాని, ప్లీడరు గారి ద్వారా గాని **తే.24-2-2025 దీన ఉదయం గం.10-30 నిముషములకు** చీపురుపల్లి కోర్టులో హాజరు కావలసి యున్నది. లేనియెడల మీ పరోక్షములో దావా ప్రొసీడింగ్సు జరుపబడును అని ఈ ప్రకటన ద్వారా తెలియజేయడమైనది.

విజయనగరం.
తే.13-2-2025 దీ.
సి.హెచ్.వేణుగోపాలరావు
న్యాయవాది, చీపురుపల్లి.

మహారాజశ్రీ చీపురుపల్లి జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
O.S. 96/2023.

Between:
Kalisetti Padma .....Plaintiff.
And:
Uppada Venkati and others ......Defendants.

ప్రకటన

పైనెంబరు దావాలో 4 & 6 ప్రతివాదులకి ప్రోసెస్ నాలుగైదు పర్యాయములు కట్టినను నోటీసులు అందనందువలన వాది కోరిన ప్రకారము పేపరు ప్రకటన ఆర్డరు వేసినారు. సదరు పేపరు ప్రకటన అంశముల ప్రకారము ఓ.యస్.96/2023 గలది తే.21-2-2025దీన మహారాజశ్రీ చీపురుపల్లి జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో వాయిదా కలదు. సదరు వాయిదాకు 4th defendant Uppada Srinu s/o Venkati, aged 30 years, Peripi Village, Cheepurupalli Mandal, Vizianagaram District and 6th defendant Uppada Sekhar s/o Ramudu, aged 35 years, Peripi Village, Cheepurupalli Mandal, Vizianagaram District పర్సనల్ గాగాని, ప్లీడరు గారి ద్వారా గాని తే.21-2-2025 దీన ఉదయం గం.10-30 నిముషములకు చీపురుపల్లి కోర్టులో హాజరు కావలసి యున్నది. లేనియెడల మీ పరోక్షములో దావా ప్రొసీడింగ్సు జరుపబడును అని ఈ ప్రకటన ద్వారా తెలియజేయడమైనది.

విజయనగరం.
తే.13-2-2025 దీ.
సి.హెచ్.వేణుగోపాలరావు
న్యాయవాది, చీపురుపల్లి.

IN THE HON'BLE COURT OF THE II Addl. JUNIOR CIVIL JUDGE VIZIANAGARAM
O.S. 640/2023

Between:-
State Bank of India Fort Branch represented by SRI TRILOCHAN BEHARA S/O RAGHUNADH BEHARA, aged 45 Chief Manager Fort branch Vizianagaram ......Plaintiff
And
NAGABATHULA RAJA ...Defendant

NOTICE
Hearing Date:21-02-2025

To
NAGABATHULA RAJA S/O BABJI aged 52 Hindu, Mandal Revenue Inspector Parvathipuram Resident of House No. 2/13 5th Battalion Chinthalavalasa Vizianagaram, 535005

Please take notice that the above matter is posted to **21-02-2025**. You shall appear in person or through your Advocate, by **10.30 AM,** failing which the matter will be decided Ex Parte.

PVS Prasad
Advocate for the Plaintiff
VIZIANAGARAM
Cell : 7799955633

IN THE HON'BLE COURT OF THE IIAddl. CIVIL JUDGE (JUNIOR DIVISION)
OS 21/2023

Between:
State Bank of India RTC Complex Branch represented by it branch manager Sri. K Koteswara Rao S/o Appala Naidu .....Plaintiff
And:
KOTHAPALII VARA PRASADA RAO S/o Simhachalam aged about43 Hindu Resident of House no 2-260 Jaddetivalasa Jami Mandal Vizianagaram 8374702289 ......Defendant

NOTICE
Hearing Date:18-02-2025

To
KOTHAPALII VARA PRASADA RAO S/o Simhachalam aged about 43 Hindu Resident of House no 2-260 Jaddetivalasa Jami Mandal Vizianagaram.

Please take notice that the above matter is posted to **18-02-2025**. You shall appear in person or through your Advocate, by **10.30 AM,** failing which the matter will be decided Ex Parte.

PVS Prasad
Advocate for the Plaintiff
VIZIANAGARAM
Cell : 7799955633

మహారాజశ్రీ విజయనగరం 2వ అదనపు జూనియరు సివిలు జడ్జివారి కోర్టులో
OS : 08/2023

Between:
Paidi Sarada & Others ......Plaintiff
And :
Paidi Ramana & Others .....Defendants

Notice to
D-14 : Chandrampati Srinivasarao, S/o Late Subbarao, కొప్పెర్ల విలేజ్, పూసపాటిరేగ మండలం, విజయనగరం జిల్లా.
D-15 : Chandrampati Ammanna, W/o Late Subbarao, కొప్పెర్ల విలేజ్, పూసపాటిరేగ మండలం, విజయనగరం జిల్లా.

పై నెంబరు గల దావాలో మీకు పై కోర్టువారి నుండి అనేకసార్లు నోటీసులు పంపినా మీరు తీసుకోనందున సదరు దావాలో మీకు నోటీసు నిమిత్తం తే 04-03-2025దీకి వాయిదా వేసిరి. సదరు దావాలో/పిటిషనులో మీకు ఆక్షేపణలున్న ఎడల పై కోర్టులో **తే 04-03-2025దీన ఉదయం 10-30 నిమిషాలకు** హాజరై మనవి చేసుకోవలెను. లేనిచో సదరు దావా/పిటిషను మీ పరోక్షమందు తీర్మానించబడును.

ఇట్లు
Sri J.Bheemasena Rao
Advocate for Plaintiff,
Vizianagaram,
Cell: 9441053628